క్లుప్తంగా

యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా చరణ్‌రెడ్డి



నియామకపత్రం ఇస్తున్న శివసేనారెడ్డి

మీర్‌పేట: తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా రంగారెడ్డి జిల్లా మీర్‌పేట కార్పొరేషన్‌కు చెందిన సామిడి చరణ్‌రెడ్డి నియమితులయ్యారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి బుధవారం రాత్రి చరణ్‌రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చరణ్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవికి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శివసేనారెడ్డి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి విజయం కోసం అహర్నిశలు పనిచేస్తున్నామన్నారు.

జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



దర్గాలో ప్రార్థనలు చేసిన నాయకులు

కందుకూరు: చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు విస్లావత్ శ్రీనివాస్, జగదీశ్, కె.వి ఘ్నేశ్వర్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, ఎన్.రవీందర్, ఎ.శేఖర్‌రెడ్డి, బాలునాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

తలకొండపల్లి: రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన వెంకటాపూర్ గ్రామస్తులు నరేష్, పరశురాం కుటుంబాలను ఆదుకుంటామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం వెంకటాపూర్‌కు వెళ్లిన ఎమ్మెల్యే వారి కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అన్నివిధాలుగా ఆదుకుంటామని అన్నారు.

ఆట ఆడేద్దాం..ఈదేద్దాం!



సరూర్‌నగర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్

ఆయా క్రీడాంశాల్లో శిక్షణకు సై

- సరూర్‌నగర్ స్విమ్మింగ్‌పూల్‌కు చిన్నారుల క్యూ
- సామర్థ్యానికి మించి రాక
- ఉదయం, సాయంత్రం క్రీడాకారులతో కిటకిట
- స్విమ్మర్లను వేధిస్తున్న మౌలిక సదుపాయాల కొరత

హుడాకాంప్లెక్స్: విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో తల్లిదండ్రులు పిల్లలను ఇంటి వద్ద ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక క్రీడాంశాల్లో శిక్షణ ఇప్పిస్తున్నారు. పిల్లల అభిష్టం మేరకు ఏదో ఒక క్రీడాంశాన్ని ఎన్నుకొని తర్ఫీదు ఇప్పిస్తున్నారు. ముఖ్యంగా స్విమ్మింగ్ నేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రైవేటు స్విమ్మింగ్ పూల్స్‌లో ఫీజులు భారీగా ఉండటం, నిర్వహణ కూడా అధ్వానంగా ఉండటంతో సరూర్‌నగర్ స్టేడియంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్విమ్మింగ్‌పూల్‌కు చిన్నారులు పోటెత్తుతున్నారు. సామర్థ్యానికి మించి పిల్లలు వస్తుండటంతో నిర్వాహకులు కూడా ఏమీ చేయలేక చేతులెత్తేయాల్సి వస్తుంది. ఈత నేర్చుకోవాలని ఎంతో ఆశతో వచ్చిన వారికి అడ్మిషన్లు కూడా దొరకని పరిస్థితి నెలకొంది.

ఇతర క్రీడాంశాల్లోనూ..

స్విమ్మింగ్‌తో పాటు ఇతర క్రీడాంశాల్లోనూ శిక్షణ ఇస్తున్నారు. ప్రతీ రోజు ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకూ ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు. బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, వాలిబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, ఆర్చరీ, క్రికెట్, రన్నింగ్, స్కేటింగ్, జిమ్నాస్టిక్, కరాటే, కబడ్డీ, ఖోఖో, స్విమ్మింగ్ వంటి క్రీడాంశాల్లో నామమాత్రపు ఫీజుతో శిక్షణ ఇస్తున్నారు. స్టేడియంలో పదిమంది వరకు రెగ్యులర్ కోచ్‌లు ఉన్నారు. విశాలమైన క్రీడామైదానంతో పాటు అనుభవం ఉన్న కోచ్‌లు ఇక్కడ ఉండటంతో మెజార్టీ తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడికే పంపుతుంటారు. అయితే విద్యార్థుల నిష్పత్తి మేరకు కోచ్‌లు లేకపోవడంతో అధికారులు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కోచ్‌లుగా ఎంపిక చేసి, వారికి ఉపాధి కల్పిస్తున్నారు. ఈ సమ్మర్ క్యాంపులు కేవలం విద్యార్థులకే కాదు ప్రైవేటు కోచ్‌లకు ఉపాధి అవకాశంగా మారాయి.

ఇవీ ప్రయోజనాలు..



మెళకువలు నేర్పిస్తున్న కోచ్ సంజయ్‌సింగ్

- స్విమ్మింగ్ సహా ఇతర క్రీడాంశాలతో శారీరక దృఢత్వానికే కాదు మానసికోల్లాసానికి పాటుపడుతాయి. విద్యార్థుల మధ్య స్నేహ భావం, ఐక్యతా పెరుగుతుంది.
- నాయకత్వ లక్షణాలు అలవడుతాయి. ఆటలు శరీరంలోని కొవ్వు కరిగిస్తాయి.
- పిల్లలు ఊబకాయం బారినపడకుండా రక్షిస్తుంది.
- రక్త ప్రసరణతో పాటు గుండెపని తీరు మెరుగుపడుతుంది.
- మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలను దరిచేరనివ్వదు.
- ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో గట్టిగా శ్వాస తీసుకుని వదలడం వల్ల శ్వాస నాళాలు బలపడుతాయి.
- కండరాలు, ఎముకలు గట్టిపడుతాయి.
- మెదడు కూడా చురుగ్గా పని చేస్తుంది.



సిద్ధార్థ పర్యవేక్షణలో స్విమ్మింగ్ చేస్తున్న చిన్నారులు

కోచ్‌ల సంఖ్య పెంచాలి

ఐదు సామర్థ్యం కలిగిన స్విమ్మింగ్ పూల్లో ఒక బ్యాచ్‌లో 70 మందినే అనుమతించాల్సి ఉంది. కానీ ఇక్కడ వంద మంది వరకు ఒకేసారి స్విమ్ చేయాల్సి వస్తోంది. దీంతో పూల్‌పై ఒత్తిడి పెరుగుతోంది. పిల్లలు ఒకరిపై ఒకరు పడి నీటమునిగే ప్రమాదం ఉంది. చిన్నారుల సామర్థ్యం మేరకు కోచ్‌లు లేకపోవడంతో నెల రోజుల్లో నేర్చుకోవాల్సిన ఈతను రెండు మూడు నెలలైనా నేర్చుకోలేక పోతున్నారు. పూల్ సామర్థ్యంతో పాటు కోచ్‌ల సంఖ్య కూడా పెంచాలి.

– సిద్ధార్థ, జాతీయ స్విమ్మింగ్ క్రీడాకారుడు

అడ్మిషన్ ఇవ్వలేక పోతున్నాం

18 ఏళ్లుగా ఇక్కడే కోచ్‌గా పని చేస్తున్నా. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఈత నేర్చుకునే వారి సంఖ్య రెట్టింపైంది. చిన్నారుల నిష్పత్తి మేరకు పూల్ సామర్థ్యం లేక పోవడంతో అందరికీ అడ్మిషన్ ఇవ్వలేక పోతున్నాం. ప్రస్తుత జనాభా అవసరాలకు అనుగుణంగా మరో స్విమ్మింగ్ పూల్‌ను ఏర్పాటు చేయాలి. కొత్తగా ఎనిమిది బ్లాక్‌ల సామర్థ్యం కలిగిన స్విమ్మింగ్ పూల్ సహా గ్యాలరీ ఏర్పాటు చేయడం ద్వారా సమస్యను పరిష్కరించొచ్చు.

– సంజయ్‌సింగ్, స్విమ్మింగ్ కోచ్

కాంగ్రెస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు: దన్నారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ తదితరులు

కందుకూరు: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని దన్నారంలో మాజీ సర్పంచ్ శ్రీదేవిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తుందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రైతుల బాగు కోసం కాంగ్రెస్ నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, అనేగొని పాండుగౌడ్, మంద నర్సింహా, నీలం యాదగిరి, దీపక్, దండు ధనరాజ్, ఎ.రాములు, రవి, పర్వతాలు, కృష్ణ, పి.పర్వతాలు, యాదయ్య పాల్గొన్నారు.

బాచుపల్లి, జైత్వారంలో...

బాచుపల్లి, జైత్వారం, కేకే బస్తీల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, జిల్లా పార్టీ మాజీ ప్రధానకార్యదర్శి బొక్క భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.భోజిరెడ్డి, ఇ.శంకరయ్యయాదవ్, దీప తిరుపతి రెడ్డి, చల్లా కృష్ణారెడ్డి, ఓర్సు నర్సింహా, డి.వెంకటరమణ, ఎస్.మహేందర్‌ముదిరాజ్, ఆరోగ్యరెడ్డి, శ్రీశైలం, వెంకటేష్, విజయ్, థామస్, తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో...



బడంగ్‌పేట్: అల్మాస్‌గూడలో ప్రచారం చేస్తున్న మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని బాలాజీనగర్, అల్మాస్‌గూడలోని పలు కాలనీల్లో మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. చేవేళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, చప్పిడి సంతోష్‌రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించండి'

పహాడీషరీఫ్: చేవెళ్ల అభివృద్ధి కోసం బీజేపీని గెలిపించాలని బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఈరంకి విశ్వనాథ్ గౌడ్, ఉపాధ్యక్షుడు లిక్కి విజయేందర్ రెడ్డిలు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రంగ నాయకుల కాలనీ, బాలాజీనగర్, మామిడిపల్లిలలో గడప గడపకు తిరుగుతూ ప్రచారాం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక ఉగ్రవాద సమస్యను నివారించారన్నారు. అన్ని రంగాలలో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. అందరికీ అందుబాటులో ఉండే కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాన్నారు. ఈ కార్యక్రమంలో కానుగుల విష్ణుష్, అరుణ్, రఘు, ప్రవీణ్, నవీన్ యాదవ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..



కందుకూరు: ఆకులమైలారంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ తదితరులు

కందుకూరు: దేశ భవిష్యత్ బీజేపీతోనే ముడిపడి ఉందని, అందరూ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి పార్టీని గెలిపించాలని ఎంపీపీ మంద జ్యోతిపాండు కోరారు. గురువారం మండల పరిధిలోని ఆకులమైలారంలో ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మరోసారి కేంద్రంలో నరేంద్రమోడీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

మీర్‌పేటలో..

మీర్‌పేట: చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మీర్‌పేట కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గాజుల మధు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.

'కాసానిని గెలిపించండి'



బడంగ్‌పేట్: అల్మాస్‌గూడలో ప్రచారం చేస్తున్న కాసాని మాధవి

పహాడీషరీఫ్: చేవెళ్ల గడ్డపై బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని మామిడిపల్లి కార్పొరేటర్ సుక్క శివకుమార్ పేర్కొన్నారు. కాసానికి మద్దతుగా గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 14 ఏళ్ల పాటు కొట్లాడి తెలంగాణను సాధించారన్నారు. అభివృద్ధి కోసం తెలంగాణ వాదం పార్లమెంట్‌లో వినిపించాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కోట్ల వెంకటేష్, కృష్ణ, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, సురేశ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: చెవేళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని కౌన్సిలర్ రవినాయక్ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తకంచె తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు.

బడంగ్‌పేట్‌లో..

బడంగ్‌పేట్: కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని మాజీ సర్పంచ్ రామిడి రాంరెడ్డి ఓటర్లను కోరారు. అల్మాస్‌గూడలోని ఓల్డ్ విలేజ్‌తో పాటు 24, 25, 26, 2, 3, డివిజన్‌ల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, బడంగ్‌పేటలోని 23వ డివిజన్‌లో మాజీ కౌన్సిలర్ గుర్రం ప్రసన్న వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డిలు, 30 డివిజన్‌లో కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డిలు ప్రచారం చేశారు.



హుడాకాంప్లెక్స్: భగత్‌సింగ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న అరవింద్, తదితరులు

అల్మాస్‌గూడలో..

బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని కోడలు కాసాని మాధవి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరిగి కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మాజీ సర్పంచ్ రామిడి రాంరెడ్డి, నర్మదదేవి, శిరిషా, సరిత, ఆకుల సరిత, శ్రీపాల్‌రెడ్డి, తుఫాన్‌రెడ్డి, రంజిత తదితరులు ఉన్నారు.

సరూర్‌నగర్‌లో..

హుడాకాంప్లెక్స్: కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని సరూర్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆకుల అరవింద్ కుమార్ ఓటర్లను వేడుకున్నారు. భగత్‌సింగ్‌నగర్, బాపూనగర్‌లలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నా, పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించాలన్నా కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఇంటూరి అంకిరెడ్డి, లోకసాని కొండల్‌రెడ్డి, పందుల రాజు, పోలె అరవింద్, సుశీలారెడ్డి, రిషీ, కట్టు, కట్టు ప్రవీణ్, జహీర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు అందరూ సహకరించాలి

కొందుర్గు: ఈ నెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఎస్సై కృష్ణయ్య సూచించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో 22 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 27 పోలింగ్ బూత్‌లను 19 లొకేషన్లు, మూడు రూట్లుగా విభజించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే పోలీసు ఖవాతులతో పాటు అవగాహన సదస్సులు నిర్వహించామ న్నారు. కొందుర్గు మండల కేంద్రాన్ని సమ స్యాత్మక గ్రామంగా గుర్తించామని తెలిపారు. అందరూ పోలీసులకు సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా చూడాలని కోరారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదిగినప్పుడే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భవానిశంకర్ అన్నారు. పట్టణంలోని కేఎస్ గార్డెన్‌లో గురువారం భవానిశంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కాలేజ్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. లక్ష్య సాధనకు ప్రణాళికలను రూపొందించుకొని నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళాశాల డైరెక్టర్లు విశ్వనాథ్, స్వామి, మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, కరుణాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాలీబాల్ శిక్షణ శిబిరం

యాచారం: వేసవి సెలవులను పురస్కరించుకుని చింతపట్ల ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎండీ.సాబేర్ గురువారం వేసవి వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో.. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 10గంటల వరకు శిక్షణ ఉంటుందని సాబేర్ తెలిపారు. చింతపట్ల గ్రామంతో పాటు ఆసక్తి కలిగిన చుట్టుపక్కల గ్రామాల యువతీయువకులు, విద్యార్థులు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. చింతపట్ల నుంచి ఎంతోమంది యువత, విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నారని తెలిపారు. కాగా చింతపట్లలో సాబేర్ గత పదేళ్లుగా ఉచిత వాలీబాల్ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు.. గిరి, నరేష్, సుధాకార్, అరుణ్, పాండు, గ్రామస్తులు మధుకర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరిక



మహేశ్వరం: కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న అంజయ్య



కందుకూరు: పార్టీలో చేరుతున్న మాదాపూర్ వాసులు

కందుకూరు: కాంగ్రెస్ అమలు చేస్తునసంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరుతున్నారని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. మాదాపూర్, పెద్దమ్మ తండాలకు చెందిన పలువురు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ఎస్ కృష్ణనాయక్, మాజీ సర్పంచ్ మంద సాయిలు, లచ్చానాయక్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ సమక్షంలో చేరారు. మాదాపూర్‌కు చెందిన ఎ.శివకుమార్, ఎ.ప్రకాశ్, ఎస్.చంటి, వెంకటేష్, వంశీ, బాలరాజ్, జంగయ్య, యాదయ్య, సన్నీ, భరత్, సాయికుమార్, సంపత్, రాజు, శ్రీనివాస్, పాపయ్య, రవి, నరేందర్, ఎ.రవి, పృథ్వీరాజ్, బలరామ్‌గౌడ్, చంద్రారెడ్డి, భరత్‌రాజ్, జగన్, పోచయ్య, పాండు, సత్తయ్య బలరామ్, పెద్దమ్మతండాకు చెందిన మేఘావత్ వినోద్, ముడావత్ గణేష్, జగన్, కుమార్, వాలియా, సంతోష్, లోకేష్, సురేష్, విష్ణు, చింటూ, రాకేష్, రాజేష్, వర్దన్, కిరణ్‌సాయి తదితరులకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ శ్రీధర్, ఏ.పాండుగౌడ్, శ్రీకాంత్, అనిల్, కరుణాకర్‌రెడ్డి, శంకర్, రవినాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

నేదునూరు నుంచి..

నేదునూరుకు చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ సాధ పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎస్.కృష్ణనాయక్, మైనార్టీ నాయకులు ఎండీ ఫసియోద్దీన్, రాములు, మల్లగల శ్రీశైలం తదితరులు మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్ రెడ్డి, మండల కోఆర్డీనేటర్ ఎండీ అప్జల్‌బేగ్, బొర్ర సురేశ్, వరికుప్పల బాబు, సోలిపేట అమరేందర్ రెడ్డి, ఎండీ మున్వార్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో..



మహేశ్వరం: తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ సమక్షంలో చేరుతున్న విజయ్ నాయక్

మహేశ్వరం: చేవెళ్ల పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి విజయం ఖాయమని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేఎల్‌ఆర్ మాట్లాడుతూ ప్రజలను గుర్తు పట్టని, ప్రజా సమస్యలు తెలియని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఓడించాలన్నారు. బీజేపీకి ఓటేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోరుపోలు రఘుమారెడ్డి, డీసీసీ మాజీ కార్యదర్శి చాకలి యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, సంభ మల్లేశ్, రాజేందర్, ఎర్ర చంద్రమోహన్, గల్ల శ్రీకాంత్, కేజే.ప్రసాద్, భాస్కర్, ముస్కిన్, బాల్‌రాజ్, నవీన్, షఫీ, నర్సింహ, రమేష్, శ్రీనివాస్, మల్లేష్, రమేష్ గౌడ్, శంకరయ్య, బాలు పలువురు పాల్గొన్నారు.

పహాడీషరీఫ్‌లో..

పహాడీషరీఫ్: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రంగ నాయకుల కాలనీకి చెందిన 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు గురువారం కారును వీడి హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కేఎల్‌ఆర్, బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, పహాడీషరీఫ్ కౌన్సిలర్ కొండల్ యాదవ్‌ల పర్యవేక్షణలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ రంగ నాయకుల కాలనీ అధ్యక్షుడు ఇరగొట్టి కృష్ణ, యూత్ అధ్యక్షుడు గండికోట రాము, గండికోట వినోద్, ఇరగొట్టి సతీశ్, పత్లావత్ రమేశ్, మరాఠి బాబు, మరాఠి యాదవ్, రాహుల్, జె.మోహన్, కోటేశ్, ఆంజనేయులు, వెంకటేశ్, హుస్సేన్, వెంకటేశ్, శివ, సంతోష్, నాగరాజు, ఇరగదీన్ల శ్రీను, పిట్ల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం: గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించి బీజేపీ, బీఆర్ఎస్‌లకు తగిన బుద్ధి చెప్పాలని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి పేర్కొన్నారు. హర్షగూడ బీర్ఎస్ ఎంపీటీసీ ఎం.విజయ్ నాయక్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ప్రజల కోసం అనునిత్యం పని చేసే గడ్డం రంజిత్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీలు కోరుపోలు రఘుమారెడ్డి, పాండు నాయక్ పలువురు పాల్గొన్నారు.